



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
సెప్టెంబరు 21, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


## బీజేపీ, కాంగ్రెసోళ్లు రాష్ట్రానికి శని



ఆ నేతలను కాళేశ్వరం నీటిలో ముంచాలి

నీళ్లు ఉన్నయో.. లేదో అప్పుడు తెలుస్తుంది

బీజేపీ నేతలు సంక్షేమ పథకాలు ఒద్దని చెప్తున్నారు

ఆర్థిక మంత్రి హరీశ్‌రావు

## ప్రధానిని రమ్మన్నందుకు బర్తరఫ్!



చనిపోయిన రైతు కుటుంబాన్ని కలవాలని సూచన

మహారాష్ట్ర వ్యవసాయ సంస్థ అధ్యక్షుడు బర్తరఫ్



## సికింద్రాబాద్ -నాందేడ్ -తిరుపతి మధ్య ప్రత్యేక రైళ్లు..

హైదరాబాద్ : సికింద్రాబాద్ -సుబేదార్‌గంజ్, నాందేడ్ -తిరుపతి మధ్య నాలుగు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులు మంగళవారం వెల్లడించారు. ఈ ప్రత్యేక రైళ్లు ఈ నెల 24 నుంచి అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే సికింద్రాబాద్ -తిరుపతి రైల్వే స్టేషన్ల మధ్య అదనంగా మరో రెండు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ స్టేషన్ల మధ్య ప్రయాణించే ప్రయాణికులు అదనపు రైళ్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే అధికారుల బదిలీలు

**మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో అధికార పార్టీ స్ట్రాటజీ**

పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడం వెనక... అధికార పార్టీ ఎమ్మెల్యే లేకపోవడమా?

మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి కుట్ర చేశారా??

భువనగిరి యాదాద్రి జిల్లా – వార్త మిర్రర్ ప్రతినిధి : ప్రస్తుతం రాష్ట్రంలో వాడి, వేడిగా మునుగోడు నియోజకవర్గం బై పోల్స్ గురించే చర్చ కొనసాగుతోంది. మునుగోడు నియోజకవర్గంలోని రెండు మండలాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉండగా, మిగతా నాలుగు మండలాలు నల్గొండ జిల్లాలో ఉన్నాయి. గత ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన పదవికి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరడంతో, మునుగోడు నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.. ఈ ఉప ఎన్నికను అధికార టిఆర్ఎస్ పార్టీ , ప్రతిపక్ష బిజెపి, కాంగ్రెస్ పార్టీలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి . దీంతో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు నియోజకవర్గంలో తిష్ట వేసి తమ మాట వినని, అధికార పార్టీ నాయకులు చెప్పినట్లుగా నడుచు కొని అధికారులకు బదిలీలను బహుమతిగా అందజేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఎమ్మార్వో ఎంపీడీవోల బదిలీలే దీనికి నిదర్శనమని పలువురు పేర్కొంటున్నారు. అంతేకాకుండా గతంలో ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రతి గ్రామ పంచాయతీకి 25 లక్షల రూపాయలు నేటి వరకు చౌటుప్పల్ , నారాయణపూర్ మండలాల పరిధిలోని గ్రామ పంచాయతీలకు అందలేదు . దీనికి కారణం స్థానికంగా అధికార పార్టీ ఎమ్మెల్యే లేకపోవడమనే వాదనలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లేందుకు, జిల్లా మంత్రి, మునుగోడు నియోజకవర్గ బాధ్యతలను ప్రస్తుతం పర్యవేక్షిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అడ్డుకున్నారన్న వాదనలు లేకపోలేదు. గ్రామపంచాయతీలకునిధులు విడుదల అయితే ఎక్కడ రాజగోపాల్ రెడ్డికి పేరు వస్తుందోనని, గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అడ్డు పడ్డారని తెలుస్తుందని పలువురు వ్యాఖ్యానించారు. అలాగే నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్యమంత్రి రోడ్డు మార్గం లో హాజరవుతున్నారని చౌటుప్పల్ నాగులకుంట నుండి సబ్ స్టేషన్ వరకు సగం రోడ్డు వేసి, మిగతా రోడ్డు వేయడం మరిచి పోయారని స్థానికులు మండిపడుతున్నారు..అలాగే తంగడపల్లి గ్రామంలో ఒకేరోజు రోడ్డుకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేయడంతో, ఇప్పుడు కంకర తేలడం మొదలయ్యిందనీ, ఇలా నియోజకవర్గ వ్యాప్తంగా కేవలం రాజకీయ దురుద్దేశంతోనే అభివృద్ధి పనులు చేపడుతున్నారు ... తప్పిస్తే అభివృద్ధిని కాంక్షించి పనులు చేపించడం లేదని ప్రతిపక్షాల నేతలు, ప్రజలు విమర్శిస్తున్నాయి.



## పేదల కనీస అవసరాలను తీర్చేందుకే ఉచితాలు

ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోనే తెలంగాణ అప్పులు

రాష్ట్రాలను ధ్వంసం చేసేందుకు మోదీ కుట్రలు: కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 20 : రాష్ట్రాలకు కేంద్రం నిధులు నిరాకరించడం.. ఒకవిధంగా ఆర్థిక ఆంక్షలు విధించడమేనని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కే తారకరామారావు మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థపైన విశ్వాసం లేదని విమర్శించారు. రాష్ట్రాలను పూర్తిగా ధ్వంసం చేయాలని చూస్తున్నారని ప్రముఖ ఆంగ్ల దినపత్రికలు హిందూ, బిజినెస్ లైన్‌లకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారతదేశాన్ని రాష్ట్రాల సమాహారంగా ఉండాలని కోరుకొన్నారని.. కానీ ప్రధాని మోదీ మాత్రం రాష్ట్రాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. రాజ్యాంగం ద్వారా 1952లో 14 రాష్ట్రాలుగా భారతదేశం ఏర్పడితే ప్రస్తుతం వాటి సంఖ్య 29కి పెరిగిందని, ప్రధాని ఒక రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి 28కి తగ్గించారని తెలిపారు. భిన్నత్వంలో ఏకత్వంలోనే భారతదేశ అస్తిత్వం ఇమిడి ఉన్నదని పునరుద్ఘాటించారు. ప్రతి రాష్ట్రానికీ ఆత్మ గౌరవం ఉంటుందన్న కేటీఆర్.. కొందరు మాత్రం ఢిల్లీలో కూర్చొని.. మేం ఇస్తున్నాం.. మీరు మాట్లాడుతున్నారు అనడం సరికాదని స్పష్టంచేశారు. ప్రధానమంత్రి ఉచితాలపై చేసిన వ్యాఖ్యలను మంత్రి కేటీఆర్ ఖండించారు. 'మీరు అత్యధిక పేద ప్రజలు ఉన్న మూడో ప్రపంచ దేశానికి అధినేతగా ఉన్నారు. పీడిత వర్గ ప్రజల బాగోగులను చూసుకోవాల్సిన విధి ప్రభుత్వంపై ఉండదా? వాళ్ల కనీస అవసరాలను మీరు ఎట్లా తీరుస్తారు? ఉదాహరణకు మేం పెన్షన్లు ఇస్తున్నాం. పేదింటి ఆడపిల్ల పెండ్లికి ఆర్థిక సహాయం చేస్తున్నాం. ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాలను పెంచడానికి ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. ఇవాళ వాళ్లు ప్రశాంతంగా నిద్రపోతున్నారంటే.. వారి నిద్రలేమి రాత్రులకు కారణమైన సవాళ్లను పరిష్కరించినందువల్లే' అని కేటీఆర్ చెప్పారు. కేంద్రం రూ.12 లక్షల కోట్లు మాఫీ చేయడంలో లేని తప్పు.. దేశంలో రూ.2 లక్షల కోట్లు సంక్షేమ పథకాలపైన వెచ్చిస్తే తప్పెలా అవుతుందని నిలదీశారు.



## అధికారం దుర్మార్గుల కొమ్ము కాస్తోంది: రేవంత్

హైదరాబాద్ : రాష్ట్రంలో బాధితుల పక్షాన నిలవాల్సిన అధికారం దుర్మార్గుల కొమ్ము కాస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. టీఆర్ఎస్ పాలనలో అందమైన కలెక్టరేట్లు కట్టారు కానీ.. అక్కడ పేదలకు న్యాయం చేయాల్సిన వ్యవస్థలు పతనమయ్యాయని ఆరోపించారు. ఫలితంగా బాధితులు అర్జీలకు బదులుగా పెట్రోలు సీసాలతో కలెక్టరేట్లకు వస్తున్నారన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ట్వీట్ చేశారు. కాగా, ఏఐసీసీ అధ్యక్ష బాధ్యతలు రాహుల్‌గాంధీ చేపడితేనే కార్యకర్తల్లో ఉత్సాహం వస్తుందని, అందరూ కలిసి ఆయన్ను ఒప్పించాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి. హన్మంతరావు గాంధీభవన్‌లో అన్నారు.



## జూరాల టూ నాగార్జున సాగర్.. కృష్ణమ్మ ఉరకలు

హైదరాబాద్ : కృష్ణా ప్రాజెక్టులకు వరద కొనసాగుతున్నది. జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుల్లోకి వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలానికి 2,56,076 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. దీంతో ఆరు గేట్లను పది అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 884.90 అడుగుల నీరున్నది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. ఎగువనున్న జూరాల ప్రాజెక్టుకు 22.21లక్షల క్యూసెక్కుల ఉండగా.. అధికారులు 45 గేట్లను ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. అవుట్ ఫ్లో 2,21,266 క్యూసెక్కులుగా ఉన్నది. పూర్తిస్థాయి నీటి నిల్వ 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 8.750 టీఎంసీలు నిల్వ ఉన్నది.

### సాగర్ పదిగేట్ల ఎత్తివేత..

నాగార్జున సాగర్‌కు ఎగువ నుంచి వరద కొనసాగుతున్నది. దీంతో డ్యామ్ పది గేట్లను ఎత్తి 1.49లక్షల క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. సాగర్‌లో ప్రస్తుతం నీటిమట్టం 589.90 అడుగులు ఉండగా.. పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు. గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 310.55 టీఎంసీల నీరున్నది. జలాశయానికి 1.95లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. అదేస్థాయిలో అవుట్ ఫ్లో ఉన్నది.


## ఆహ్వానం

వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ పత్రికలో పనిచేయడానికి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. ఉమ్మడి జిల్లా కేంద్రాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ల నియామకం జరుగుతుంది. అనుభవం, అర్హత బట్టి వేతనం ఉంటుంది. మండల కేంద్రాలలో పనిచేయడానికి కంట్రీ బ్యూటర్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు.

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జ్

9199492224 50



## రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జడ్చర్ల టీఆర్ఎస్ పార్టీ నాయకులు

వార్త మిర్రర్ జడ్చర్ల : రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ ను ఆయన జన్మదినం సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముడా డైరెక్టర్ శ్రీకాంత్ , కౌన్సిలర్లు ఆలూరి శశికిరన్,చైతన్య చౌహాన్, మరియు AMC డైరెక్టర్ శ్రీకాంత్,హాసన్,నిసార్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ కాగుల యాదయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : జడ్చర్ల మండల పరిధిలోగల నసురుల్లాబాద్ గ్రామానికి చెందిన కాగుల యాదయ్య మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ డెంగ్యూ జ్వరంతో హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు ఆయనను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి స్థానిక నేతలతో కలిసి పరామర్శించారు అలాగే వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని డాక్టర్లకు కాగుల యాదయ్యకు మెరుగైన వైద్యం అందించాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాటక అకాడమీ చైర్మన్ బద్మి శివకుమార్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రనిల్ చంద్ తదితరులు పాల్గొన్నారు



## శ్రీ గగన్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును ప్రారంభించిన ఎం ఎల్ ఏ సుధీర్ రెడ్డి

హస్నాపురం సెప్టెంబర్ 20 వార్త మిర్రర్ : హస్తినాపురం డివిజన్లోని భూపేష్ గుప్తా నగర్ లో శ్రీ గగన్ డిజిటల్స్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును ఎం ఎల్ ఏ సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తమ నైపుణ్యంతో స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకొని పదిమందికి మార్గదర్శకులు కావాలని అన్నారు ఈ ప్రాంత వాసులకు ప్రింటింగ్ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడ షాపును ఏర్పాటు చేయడం వలన వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపారమైన దిన దిన అభివృద్ధి చెందుతుందని ఎల్బీనగర్ ఎం ఎల్ ఏ సుధీర్ రెడ్డి అన్నారు కురుమ సంఘం అధ్యక్షులు బలం ఈశ్వర్ తెరాస సీనియర్ నాయకులు కంచర్ల శివారెడ్డి మేమున్నాం మీకోసం ఫౌండేషన్ చైర్మన్ నారగోని శ్రీనివాస్ యాదవ్ నిర్వాహకులు శ్రీనివాస్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన సేవలు అందిస్తామని అన్నారు

## టి యు డబ్ల్యూ జే ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా విశాల్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా డి.రవికుమార్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 20 మల్కాజ్గిరి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా : మల్కాజ్గిరి నియోజకవర్గం నేరేడ్మెట్ లోని మహా బోధి ఫంక్షన్ హాల్లో టియుడబ్ల్యూజే మల్కాజ్గిరి యూనియన్ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఎలక్షన్స్ లో ఏకగ్రీవంగా 17 సంవత్సరాలు సుదీర్ఘ అనుభవం కలిగి వివిధ ఛానల్ లో సామాజిక మరియు క్రైమ్ వార్తలను ప్రజలకు అందిస్తూ,మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా ఎంతో మందికి సుపరిచితుడుగా మీడియా వ్యవస్థలో పనిచేస్తున్న డి.రవికుమార్ ను ఏకగ్రీవంగా మల్కాజ్గిరి ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా అధ్యక్షుడిగా విశాల్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మల్కాజిగిరి క్లబ్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఐఎన్ఎస్టిఏ ఇన్ఫ్లుయెన్జర్స్ కార్యక్రమంలో యువ నాయకుడు ఆసిఫ్ జబ్రిల్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 20 మూసాపేట్ సర్కిల్ : టీఎస్ టీఎస్ కార్పొరేషన్ చైర్మన్ జగన్మోహన్ రావు హైదరాబాదులో ఏర్పాటు చేసిన ఐఎన్ఎస్టిఏ ఇన్ఫ్లుయెన్జర్స్ సమావేశంలో ముఖ్య అతిథిగా టీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ చౌదరి, టీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు దోగుంట్ల నరేష్ ప్రజాపతి కుత్బుల్లాపూర్ యువ నాయకులు ఆసిఫ్ జబ్రిల్, సల్మాన్ సల్లూ, ఫిరోజ్ పఠాన్, రెహాన్, చందన్ సింగ్ మరియు చాలామంది యువత ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బిజెపి నేత ప్రకాష్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

సంస్థాన్ నారాయణపురం.వార్త మిర్రర్ : భూమికోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటం,నిజాం పాలన నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అదేవిధంగా వీరనారి చాకలి ఐలమ్మ ధీరత్వాన్ని పోరాట చరిత్రలను కించపరిచిన బిజెపి నాయకుడు ప్రకాశ్ రెడ్డి ని రాష్ట్ర బిజెపి పార్టీ నుండి తొలగించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ రజక వృత్తిదారుల సంఘం కన్వీనర్ రాచకొండ రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రకాశ్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమానికి మండల బీసీ సంఘం యువజన సంఘం, కురుమ , గిరిజన, దళిత, కుమ్మరి, కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీ,టిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించి నేటి తెలంగాణ ప్రాంతం నిజాం నవాబుల పాలనలో కొనసాగేదని వారి పాలనలో అణగారిన వర్గాల ప్రజలు దొరలు,భూస్వాముల కింద అణిచివేయబడి తిండి లేక బ్రతకడానికి స్వేచ్ఛ లేక, మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేక రజాకారులతో చేర్చబడి ఉండేదని గడీలలో వెట్టిచాకి కొనసాగిందని అన్నారు. స్త్రీల బట్టలూడదీసి బతుకమ్మ లాటించిన దొరల గడియలను దోపిడీ పాలనను నిరసిస్తూ ఆంధ్ర మహా సభ తీర్మానంతో చైతన్యం కలిగి పోరాట స్ఫూర్తితో ప్రాణాలను లెక్కచేయకుండా రజాకార్లకు ఎదురొడ్డి నిలిచిన పోరాడిన చరిత్ర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులదన్నారు. 17న తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా ఓ టీవీ ఛానల్లో చర్చ వేదిక ద్వారా అవాస్తవాలు మాట్లాడిన ప్రకాష్ రెడ్డిని బిజెపి నుండి తొలగించి తెలంగాణ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేసి బిజెపి నాయకులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ఉప్పల ఆంజనేయులు, ఏపూరి సతీష్, చిలక రాజు లక్ష్మయ్య, రజక సంఘం అధ్యక్షులు ఉప్పల వెంకటేష్,ఐతరాజు యాదయ్య,కడ్తల సాయిలు,బీసీ సంఘం అధ్యక్షులు గణం నరసింహ, ఘనం అంజయ్య,వీరమల్ల కార్తీక్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, సిపిఐ గ్రామ కార్యదర్శి చిలువేరు అంజయ్య, రాసమల్ల యాదయ్య, ప్రజ్ఞానాయక్, మార్కండేయులు, కట్ట లింగయ్య, ఏపూరి గోపాల్,బాలయ్య, రాములు,మంచాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యురెడ్డి

వార్త మిర్రర్ జడ్చర్ల : రాజపూర్ మండలంలోని చోక్కంపేట్ గ్రామానికి చెందిన బోయ కృష్ణయ్య(70) అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని TRS పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి తెలియజేయడం జరిగింది. వారి మృతికి సంతాపం తెలిపి, ఆర్థిక సాయన్ని ప్రకటించడం జరిగింది. అంత్యక్రియల ఖర్చుల కోసం బాధిత కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంచాల కృష్ణయ్య, ఉప సర్పంచ్ బోయ నిలమ్మ, కో-ఆప్షన్ మెంబర్ అజీమెమోద్దీన్, కుమ్మరి రాజు, కృష్ణ, సురేష్, లక్ష్మీనారాయణ, మహేష్, గణేష్, గ్రామస్తులు, యువసేన నాయకులు, %ు=ూ% పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం మండల కమిటీ అధ్యక్షుడిగా దాసోజు వెంకటాచారి అనంతరం కార్యవర్గం పూర్తి కమిటీని ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల కేంద్రంలో దేవస్థానం ప్రాంగణంలో స్వర్ణకార సంఘం మండల సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని పూర్తిగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా రాచకొండ నీరంజన చారి, కట్ల భాస్కర్ చారి,మండల అధ్యక్షులుగా దాసోజు వెంకటాచారి, ఉపాధ్యక్షులుగా రాచకొండ రాంమూర్తి,వజ్రాల వెంకటాచారి, కార్యదర్శిగా కొండోజు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా కొండోజు విజయ్ కుమార్,కురెళ్ళ జ్ఞానేశ్వర్ చారి,కోశాధికారి కొండోజు భీష్మాచారి,వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ యాదగిరి చారి, గుంటోజు వెంకటాచారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొండపర్తి శ్రీనివాస చారి కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది




# బీజేపీ, కాంగ్రెసోళ్లు రాష్ట్రానికి శని

## ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు సిద్దిపేట జిల్లాలోని పలుచోట్ల డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ



గజ్వేల్ : రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఓర్వలేకపోతున్నారని, వారంతా తెలంగాణకు పట్టిన శని అని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గంలోని కొండపాక మండల కేంద్రంతోపాటు ఖమ్మంపల్లి, జప్తి నాచారం, దుద్దెడ గ్రామాల్లో డబుల్ బెడ్రూం ఇండ్లను మంత్రి ప్రారంభించి లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించారు. అనంతరం కొండపాక మండలం దుద్దెడలో కొత్త వారికి ఆసరా పింఛన్ పత్రాలు, మహిళలకు బతుకమ్మ చీరెలను అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. నాడు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని అడ్డుకొన్న వారే నేడు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రాజెక్టులు నిర్మించి, చెరువులు బాగుచేసి పుష్కలంగా నీటిని అందుబాటులోకి తేవడంతో రాష్ట్రంలో వరి సాగు విస్తీర్ణం అంచనాకు మించి పెరిగిందన్నారు. కొందరు ఢిల్లీ, హైదరాబాద్‌లో కూర్చొని కాళేశ్వరం నీళ్లు ఎక్కడ ఉన్నాయని అంటున్నారని, వారిని తీసుకొచ్చి మల్లన్న సాగర్‌లో ముంచితే నీళ్లు ఉన్నాయో లేవో తెలుస్తుందన్నారు. సిద్దిపేట, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, సూర్యాపేట జిల్లాల్లో చూస్తే కాళేశ్వరం నీళ్లు కన్పిస్తాయని చెప్పారు. బతుకమ్మలు వేయాలంటే కూడా ట్రాక్టర్‌తో గుంతలు తీసి నీళ్లు పోసిన రోజులను ప్రతిపక్ష నాయకులు మర్చిపోయారని ఎద్దేవా చేశా రు. తెలంగాణ ఏర్పాటుకు ముందు కరువు ఉండేదని, ఇప్పుడు కాళేశ్వరంతో నీరు పుష్కలంగా ఉన్నదన్నారు. రాష్ట్రంలో పండిన పంట నిల్వ చేయడానికి గోదాములు సరిపోవడం లేదని తెలిపారు. ఉపాధి కోసం వలస పోయిన తెలంగాణలో.. ఇప్పుడు బెంగాల్, బీహార్, ఒడిశా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి కూలీలు వలస వస్తున్నట్టు చెప్పారు. తెలంగాణకు అన్యాయం చేస్తున్న బీజేపీ నేతలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్రంలో అధికారం కోసం బీజేపీ రాజకీయ జిమ్మిక్కులు చేస్తున్నదని, తెలంగాణకు మేలు చేయని వారిని నిలదీయాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఆసరా పింఛన్ అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ అధికారం ఉన్న రాష్ట్రాల్లో రూ.2 వేల పింఛన్లు ఇస్తున్నారా? అని ప్రశ్నించారు. ఢిల్లీలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉచితాలు వద్దంటున్నదని, ఉచిత కరెంట్ ఇవ్వడం వద్దంటున్నదని, వాటిని బంద్ చేసే ప్రసక్తి లేదని సీఎం కేసీఆర్ తేల్చిచెప్పడంతో నిధులు ఇవ్వకుండా సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుపడుతున్నదని ఆరోపించారు. కేసీఆర్ రైతులను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నారన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతున్నదన్నారు. ఇంకా అవసరమైన వారందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లను మంజూరు చేస్తామని చెప్పారు. తెలంగాణ ప్రజలంతా సీఎం కేసీఆర్ వైపే ఉన్నారని, కేసీఆర్ దేశరాజకీయాల్లోకి వెళ్తున్నట్టు ప్రకటించగానే తెలంగాణ ప్రజలతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైతు నాయకులంతా సంతోషాన్ని వెలిబుచ్చారని గుర్తుచేశారు. కార్యక్రమాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ వేలేటి రోజారాధా కృష్ణశర్మ, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, ఎఫ్‌డీసీ చైర్మన్ ఒంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానిని రమ్మన్నందుకు బర్తరఫ్!

ముంబై, సెప్టెంబర్ 20: ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పి ఆత్మహత్య చేసుకున్న రైతు వ్యవహారం మహారాష్ట్రలో ప్రకంపనలు సృష్టించింది. ఢిల్లీ పెద్దలకూ దీని సెగ తగులుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. చనిపోయిన రైతు కుటుంబాన్ని పరామర్శించేందుకు ప్రధాని నరేంద్రమోదీ స్వయంగా రావాలని లేదా కనీసం ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను పంపించాలని లేఖ రాసిన రైతు సంస్థ అధ్యక్షుడు పదవిని కోల్పోయారు. వసంతరావు నాయిక్ సేద్య స్వావలంబన్ మిషన్ (వీఎన్ఎస్ఎస్ఎం) అధ్యక్షుడు కిశోర్ తివారీని మహారాష్ట్ర ప్రభుత్వం ఉన్నపళంగా తొలగించింది. కారణం చెప్పనప్పటికీ ఆయన ప్రధానికి లేఖ రాసిన గంట లోపే బర్తరఫ్ చేయడం గమనార్హం. సహాయమంత్రి హోదాతో తివారీని గతంలోని ఫడ్నవీస్ ప్రభుత్వం నియమించింది. 42 సంవత్సరాల దశరథ్ ఎల్ కేదారి అనే పుణే జిల్లా రైతు తన ఆత్మహత్య లేఖలో మోదీ సర్కారు మద్దతు ధర ఇవ్వకపోవడంపై తీవ్ర పదజాలంతో దుయ్యబట్టారు. మద్దతుధర లేకపోవడం వల్ల తాను అనుభవించిన కష్టాలను ఏకరువు పెట్టాడు. వ్యవసాయ రంగ నిర్వహణ మోదీ వల్ల కావడం లేదని అక్షింతలు వేశాడు. మోదీ పుట్టిన రోజున, అదీ శుభాకాంక్షలు చెప్పి మరీ ప్రాణాలు తీసుకున్న రైతు ఉదంతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నది. మీడియా ఈ వార్తలను ప్రముఖంగా ప్రచురించింది. ఈ నేపథ్యంలో తివారీ రాసిన లేఖ అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టింది. మోదీ స్వయంగా వచ్చి రైతు కుటుంబాన్ని ఓదార్చాలని, లేదా పుణే పర్యటనకు రానున్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను అయినా రైతు కుటుంబ పరామర్శకు పంపించాలని సూచించడం కేంద్రంతో పాటుగా రాష్ట్రంలోని బీజేపీ కూటమి ప్రభుత్వానికి మింగుడు పడలేదన్నది బహిరంగ సత్యమే. 2015 ఆగస్టులో పదవి చేపట్టిన వ్యవసాయ స్వావలంబన్ మిషన్ చీఫ్‌గా తివారీ నియమాకం రద్దు చేసినట్టు ప్రభుత్వం ముక్తసరిగా ఉత్తర్వులు జారీచేసింది. ఎలాంటి కారణాలు తెలుపకుండా ఏకవాక్యంతో సరిపెట్టింది.

### ప్రాధాన్యతలు నిర్ణయించుకోండి

మహారాష్ట్రలోని పుణే జిల్లాలో రైతు ఆత్మహత్యపై ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వాన్ని విపక్ష నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) తూర్పార బట్టింది. ప్రభుత్వం ప్రాధాన్యతలు ఎంచుకుంటే మంచిదని ఎన్సీపీ అధినేత శరద్ పవార్ అక్షింతలు వేశారు. ఏ అంశాలపై పండుగలు జరుపుకోవాలో, దేనిని లోతుగా పరికించాలో అందలాలు ఎక్కినవారు తేల్చుకోవాలని పవార్ అన్నారు. సీఎం గణేశ్ మంటపాలను సందర్శించడాన్ని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో రైతులు నిస్పృహకు గురికావడానికి మోదీ ప్రభుత్వమే కారణమని ఎన్సీపీ ప్రతినిధి మహేశ్ తాపసే దుయ్యబట్టారు. మోదీ సర్కారు విధానాలను తీవ్రంగా ఖండించారు.

# 21న రాష్ట్ర వ్యాప్తంగా టీఎస్ పీఈసెట్ ఎగ్జామ్



హైదరాబాద్ : తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్టు (టీఎస్ పీఈసెట్-2022) నిర్వహణకు నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 21న (బుధవారం) నిర్వహించనున్న పరీక్షకు నాలుగు జిల్లాల్లో ఆరు కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఫిజికల్ ఈవెంట్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 3,632 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. సోమవారం రాత్రి వరకు 3,552 మంది అభ్యర్థులు తమ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఒకే రోజు పురుషులకు, మహిళలకు వేర్వేరుగా పరీక్షలు పూర్తి చేసేలా ఏర్పాట్లు చేశారు. సెట్ చైర్మన్‌గా ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ సీహెచ్.గోపాల్‌రెడ్డి, కన్వీనర్‌గా ఎంజీయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొఫెసర్ వి.సత్యనారాయణ వ్యవహరిస్తున్నారు. ఎంజీయూలో పరీక్షల ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి హాజరు కానున్నారు. బుధవారం ఉదయం 7 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా కేంద్రాల్లో ఈ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అభ్యర్థులు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సంబంధిత అధికారులు సూచించారు. అదేవిధంగా ప్రత్యేక కేటగిరి (ఎన్‌సీసీ, ఎక్స్ సర్వీస్‌మెన్, స్పోర్ట్ అండ్ గేమ్స్ తదితర) అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

# ఆడపడుచులకు సీఎం కేసీఆర్ కానుక

**బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్**

**నియోజకవర్గంలో 1,61,821 మంది ఆడపడుచులకు అందనున్న బతుకమ్మ చీరలు**



వార్త మిర్రర్ సెప్టెంబర్ 20 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరలను ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రారంభించారు. పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న కుత్బుల్లాపూర్ - గాజులరామారం జంట సర్కిళ్లకు చెందిన మహిళలకు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ బతుకమ్మ చీరలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 1,61,821 మంది ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆడబిడ్డల సంతోషం కోసం సీఎం కేసీఆర్ గారు బతుకమ్మ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి ఏడాది ఆడపడుచులకు సీఎం కేసీఆర్ గారు చీరలను బహుకరిస్తున్నారని చెప్పారు. మహిళల సంరక్షణ కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిలు మంగతాయారు, ప్రశాంతి, కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, దుండిగల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, కొంపల్లి వైస్ చైర్మన్ గంగయ్య నాయక్ మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్, జిహెచ్ఎంసి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపాలిటీల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

**రూ.19.93 లక్షల విలువ చేసే**

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కేపి వివేకానంద్**



వార్త మిర్రర్ సెప్టెంబర్ 20 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : కుత్బుల్లాపూర్ నియోజక వర్గంకు చెందిన 52 మంది ముఖ్యమంత్రి సహాయనిధి పథకం లబ్ధిదారులకు రూ.19,93,000/- విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించి ఈరోజు పేట్ బషీరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ప్రధాన ఆశయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే వేలాది కుటుంబాలను సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, దుండిగల్ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, కొంపల్లి వైస్ చైర్మన్ గంగయ్య నాయక్ మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్, జిహెచ్ఎంసి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపాలిటీల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేకు వినతి



వార్త మిర్రర్ సెప్టెంబర్ 20 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని రామ్ రెడ్డి నగర్ కు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ను పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలం కబ్జాకు గురి కాకుండా చర్యలు చేపట్టి, ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కి వినతి పత్రాన్ని అందజేశారు. దీంతో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే పార్క్ ను అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, కాలనీ ప్రెసిడెంట్ సోమిశెట్టి వామన్ గుప్త, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు మాధవరావు, బొంత రమేష్, జనరల్ సెక్రెటరీ రాజుల రాజు, ట్రెజరర్ గుమ్మడి గోవిందరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాబు, జాయింట్ సెక్రెటరీ శివరాత్రి రాజు, యాదగిరి గౌడ్, రామచందర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ లక్ష్యం : ఎమ్మెల్యే కేపి వివేకానంద్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 20 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు ప్రజయ్ అపార్ట్మెంట్స్ మరియు 7వ వార్డు నాగార్జున డ్రీమ్ ల్యాండ్ కు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ పేట్ బషీరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పేద, మధ్య తరగతి కుటుంబాలు అధికంగా నివసిస్తున్న ప్రజయ్ అపార్ట్మెంట్స్ వద్ద వాటర్ బిల్లు అధికంగా రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నాగార్జున డ్రీమ్ ల్యాండ్ వద్ద మంచినీటి సరఫరా అందించేలా కృషి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. పేద ప్రజలకు ఇబ్బందులు లేకుండా మంచినీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాగార్జున డ్రీమ్ ల్యాండ్ లో త్వరలోనే మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, నాయకుడు వినోద్ మరియు ఆకుల శ్రీనివాస్, నర్సింహా రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 20 గాజులరామారం సర్కిల్: నెహ్రూ నగర్, మార్కండేయ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆకస్మికంగా సందర్శించి, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. నెహ్రూ నగర్, మార్కండేయ నగర్ పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విధ్యార్థుల కొరకు ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైందని అన్నారు. నెహ్రూ నగర్, మార్కండేయ నగర్ ప్రాథమిక పాఠశాలల మధ్య ఉన్న ప్రభుత్వ స్థలం కబ్జాలకు గురవుతుందని, దీనిపై వెంటనే ఎమ్మార్వో స్పందించి అక్రమ నిర్మాణాలను కూల్చేసి, ఈ స్థలాన్ని తక్షణమే విద్యార్థుల ఆట స్థలం కొరకు కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నెహ్రూ నగర్, మార్కండేయ నగర్ బిజెపి నాయకులు , యువకులు ,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పురోహిత రత్న బిరుదు అందుకున్న నాగార్జున సత్యనారాయణ శర్మ




చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం మొదుసు గూడెం గ్రామం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర దేవాలయం పూజారి నాగార్జున సత్యనారాయణ శర్మ కి శాంతి కృష్ణ సేవా సమితి వారి సహస్ర మహోత్సవాలు హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగాయి ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా పురోహిత రత్న బిరుదు, సన్మానం చెయ్యడం జరిగింది పురోహితునిగా విశేషాలు అనుభవం సేవ భావం కలిగిన సత్యనారాయణ శర్మ సేవకు మారుపేరని మంత్రి కొనియాడారు ఈ కార్యక్రమంలో సమిష్టి అధ్యక్షులు వంగాల శాంతి కృష్ణ, జూలూరి గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు



## పాతిమను ఆదుకున్న ఐక్యత ఫౌండేషన్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 20 : కల్వకుర్తి నియోజక వర్గం వెల్దండ మండలం అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధురాలికి అండగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చెరుకూరు గ్రామానికి చెందిన ఫాతిమా అనే వృద్ధురాలు కాలికి గాయం కావడంతో అనారోగ్యంతో బాధపడుతున్న ఫాతిమాకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కొండల్ ,జగన్ ,రమేష్ నాయక్,భాస్కర్ గ్రామస్తులు పాల్గొన్నారు



## కల్లుకు ఔషధ గుణాలు ఉన్నాయని ప్రచారం చేసిన ప్రభుత్వం అమ్మకాలకు మార్కెట్ సౌకర్యం కల్పించాలి

**కల్లుగీత కార్మిక సంఘం**

మిర్యాలగూడ వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం రెండవ మహాసభలు ఈనెల 26న చండూరు మండలం లో నిర్వహిస్తామని, మహాసభ కరపత్రాలను కల్లుగీత సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి చెవు గాని సీతారాములు, సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బీకార్ మల్లేష్ తో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ చండూరులో నిర్వహించే మహాసభకు జిల్లా నలుమూలల నుండి 500 మంది ప్రతినిధులు హాజరు అవుతారని ఈ మహాసభలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మహా సభలో చర్చిస్తాం అని, జిల్లాలో తాటి ఉత్పత్తుల పరిశ్రమలను ఏర్పాటు చేయాలని తాడి కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని, సభ్యత్వం ఉన్న వారందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, మంగారెడ్డి, ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎండి అంజద్, యాదగిరి, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు దోరేపల్లి రాములు , రామచంద్ర, రాము ,బంటు రామారావు తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమంలో గొప్పలు చెప్పుకోవడమే తప్ప ప్రభుత్వ పాఠశాలలకు ఒరిగిందేమీ లేదు.

**ఆలేరు కాంగ్రెస్ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య.**

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు నియోజకవర్గంలో పాదయాత్రగా వెళ్తున్న మాసాయిపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన బీర్ల అయిలయ్య. విద్యార్థులు తింటున్న భోజనాన్ని పరిశీలించారు తరగతి గదుల్లోని సౌకర్యాలను ఉపాధ్యాయులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఉపాధ్యాయుల కోరిక మేరకు తరగతి బోర్డులు ఫ్యాన్లు ఇతర మౌలిక వసతులను కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.



## తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తేవడానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి.

**మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్**

యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు నియోజకవర్గం బొమ్మల రామవరం మండలంలోని మునిరాబాద్ సోమాజిపల్లి మైసిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు బూడిద బిక్షమయ్య గౌడ్ సమక్షంలో బిజెపిలో చేరారు. బూడిద బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ. దేశ సేవలో అందరూ భాగస్వాములు కావాలని ప్రపంచ పటంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలుపుటకు నిరంతరం శ్రమిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆశయ సాధనాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి తేవడానికి అందరం కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు గుంటి నరసింహ యాదవ్ మోటి వెంకటేష్ బోయినపల్లి రమేష్ తిరుమల కృష్ణ గౌడ్ అనిల్ గౌడ్ పవన్ రవీందర్ భీమా పాండు నాయకులు పాల్గొన్నారు.



## పడిపూజ కోసం విరాళం అందించిన జడ్పిటిసి ఎంపిటిసిలు

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 20 : రంగారెడ్డి జిల్లా కర్తాల్ మండల పరిధిలో సేవాలాల్ మహారాజ్, మేరామయాడి పడిపూజ కోసం జడ్పిటిసి, ఎంపిటిసిలు కలిసి 21,000/ ఆర్థిక సాయం కడ్తాల్ మండలంలోని సాలార్పూర్ గ్రామంలో బంజారా ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్, మేరామయాడిల మాలలు వేయడం గత కొంతకాలంగా ఆనవాయితీగా వస్తుంది. అయితే త్వరలో స్వాములు నిర్వహించే పడిపూజ కార్యక్రమానికి గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, స్థానిక ఎంపీటీసీ ప్రియా రమేష్ తో కలిసి 21000 ఆర్థిక సాయం చేయగా.. మాజీ ఎంపీపీ సువాలి పంతు నాయక్ 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ బంజారా ఆరాధ్య దైవం సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు మేరామయాడి మాలలు వేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఇదే భక్తిని యావత్ బంజారా ప్రపంచానికి తెలపాలని సూచించారు. మాజీ ఎంపిటిసి సాయిలు, నాయకులు దాస్య, రాఘవరెడ్డి, జేమ్లా, జంగయ్య, కుమార్, గురు స్వామి కీమ్లా, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధర కల్పించే విధంగా చట్టాన్ని తీసుకురావాలి

## 22న జరిగే రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



మిర్యాలగూడ వార్త మిర్రర్ : రైతులకు పంట గిట్టుబాటు ధర కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని తీసుకురావాలని మాజీ ఎమ్మెల్యే రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి కోరారు మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులు పండించిన పంటకు సరైన మద్దతు ధర అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాపోయారు. పంటలకు సరైన గితుబాటు ధర అందించేందుకు గాను ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని దానికోసం రైతంగం బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అసలే పెట్టిన పెట్టుబడి లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఎరువులపై సబ్సిడీ ఎత్తివేయడం మరింత భారంగా మారుతుందని వాపోయారు ఆలోచనలు వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వని ప్రభుత్వాలు ఇతర దేశాల నుండి ఆహార పదార్థాలను దిగుమతి చేసుకోవడం సరైనది కాదన్నారు. ఆహార పదార్థాలు ఉత్పత్తి చేసేందుకు రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటికే వ్యవసాయరంగం సంక్షోభంలో నెట్టి వేయబడిందని దేశంలో ఆర్థిక సంక్షోభం పెరిగిపోయింద అన్నారు. రైతన్న వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ రైతులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు.

### 22న రైతు సంఘం జిల్లా మహాసభ

ఈనెల 22న మిర్యాలగూడలో రైతు సంఘం జిల్లా మహాసభ నిర్వహిస్తున్నామని తెలిపారు.

పట్టణంలోని రామచంద్ర గూడెం వద్ద ఉన్న ఎస్ ఆర్ ఆర్ గార్డెన్లో ఈ మహాసభ జరుగుతుందన్నారు. ఈ మహాసభకు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ టి సాగర్ హాజరవుతున్నట్టు తెలిపారు. జిల్లా నలుమూల నుండి రైతు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సగం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు పిల్లుట్ల సైదులు, చాంద్ భాయ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించిన దైద రవీందర్

నకిరేకల్ వార్త మిర్రర్: నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లోని పేద వర్గాలకు దేవాలయం అయిన ప్రభుత్వ ఆసుపత్రిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడిన టి పి సి సి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ సందర్భంగా మాట్లాడుతూ నకిరేకల్ ఆసుపత్రి పరిస్థితి ఉన్న రోగానికి వైద్యం సంగతి దేవుడెరుగు కొత్త రోగం వచ్చేలా ఉన్నదని . ఈ ఆసుపత్రిలో రోగానికి కావలసిన మందులు అందుబాటులో ఉండవు యాంటీబయటిక్ అసలే ఉండవు టెస్టులు బయట చేసుకోవాల్సిందే , 18 నెలల క్రితమే కొత్త మొబైల్ ఎక్సరే మిషన్ వచ్చిన ఇప్పటి వరకు దాని కవర్లే విప్పలేదంటే ఈ ఆసుపత్రి పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం అవుతుంది , అలాగే ఆసుపత్రిలో మంచినీటి అవసరాల కోసం కట్టిన ట్యాంక్ కు పైప్ లైన్ కనెక్షనే ఇవ్వలేదు ఆసుపత్రిలో డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉంది పోస్టుమార్టం రూమ్ లో అవసరమైన వసతులు లేవు 100 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ అయినా దానికి కావలసిన వసతులు సమకూర్చలేదు ఇక్కడ ప్రసవాలు నార్మల్ అయితేనే చేస్తారట ఆపరేషన్ అవసరమైతే ప్రయివేటు ఆసుపత్రికి పోవలంట పేద ప్రజల ఆరోగ్యం అంటే ఇంత నిర్లక్ష్యమా అందరికి విద్య, వైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వున్నదని దాన్ని విస్మరిస్తె ఎట్లా అని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ని ప్రశ్నించారు జిల్లా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యంతో శిరసు అఖిల చనిపోవడంతో ప్రభుత్వ దవాఖానకు రావాలంటే పేద ప్రజలు వణికి పోతున్నారని వారికి భరోసా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వాలపై వున్నదని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఆసుపత్రి సందర్శించి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారుకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దం విజయ్ , భూతుకూరి వెంకట్ రెడ్డి , చింతల శ్రీనివాస్ యాదవ్ , మైనార్టీ నాయకులు రియాజ్ ఖాన్ , యం.డి యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , యూత్ కాంగ్రెస్ నాయకులు చెనగోని రాజశేఖర్ గౌడ్ , జావాజి ప్రమోద్ కుమార్ , వెంకటేష్ , సాయి , మధు , చెరుపల్లి సైదులు , పశుపతి , పొట్టబత్తుల నరేష్ , నవీన్ , సురేష్ , సాయి ,పందిరి సతీష్ , మాచర్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ హాస్పిటల్‌ని తనిఖీ చేసిన జెడ్పీటిసి అనురాధ పత్య నాయక్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 20 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలో అమనగల్లు ప్రభుత్వ హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన అమనగల్లు జడ్పీటీసీ జిల్లా సాంఘిక సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనురాధ పత్య నాయక్ తెలంగాణ ప్రభుత్వం అమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిని పి హెచ్ సి నుంచి సి హెచ్ సి గా మార్చింది అని అమనగల్లు ప్రాంత వాసుల అవసరాన్ని దృష్టి లో పెట్టుకుని శాసనసభ్యులు జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ని కలిసి కొత్త ఆసుపత్రి భవనం కోసం కృషి చేస్తానని జడ్పీటీసీ చెప్పడం జరిగింది. అదే విదంగా ఆసుపత్రి సిబంధి తో మాట్లాడుతూ హాస్పిటల్ కీ వచ్చే రోగులకు ఇబ్బంది లేకుండా చూడాలని చెప్పడం జరిగింది ఆసుపత్రిలోని సమస్యలు త్వరలోనే సమస్యలు పరిస్కారం అవుతాయాన్ని చెప్పడం జరిగింది అమనగల్ హాస్పిటల్ సమస్యలను గుర్తించి రాష్ట్ర ఆరోగ్య కమిషనర్ డా"అజయ్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడడం జరిగింది. త్వరలోనే ఆసుపత్రి సీబ్బంది ని నియమించి సమస్య ను పరిష్కరిస్థనని చెప్పడం జరిగింది. ఎంపీటీసీ ధోనాధుల కుమార్, మైనార్టీ నాయకులు ఖలీల్, కౌన్సిలర్ సోనాజైరాం నాయక్, అమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాష్, St సెల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు రమేష్, పూసల భాస్కర్,విటాయ్ పల్లి రమేష్, అమనగల్లు మున్సిపాలిటీ టీఆర్ఎస్ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్,రైసల్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు



## మాట ఇవ్వటమే కాదు నెరవేరుస్తున్న ఐక్యత ఫౌండేషన్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 20 : కల్వకుర్తి నియోజక వర్గంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామానికి ఇచ్చినటు వంటి హామీ మేరకు 150మీటర్ల సి సి రోడ్ నిర్మాణానికి సంబంధించిన సిమెంట్ ను పంపియడం జరిగింది దానికి గ్రామ ప్రజలు పెద్దలు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు

## సోను కరాటే అకాడమీ ఆధ్వర్యంలో 12 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ గెలుపుపొందారు



సెప్టెంబర్ 20 వార్త మిర్రర్ న్యూస్ కడ్తాల్ : రం గారెడ్డి జిల్లా కడ్తల్ జడ్పీ జి హెచ్ ఎస్ మాజీ విద్యార్థి అయిన సోనియా గత నాలుగు నెలలుగా జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది సెప్టెం బర్ 18 తారీకు రాష్ట్రస్థాయిలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం లో జరిగిన కరాటే టోర్నమెంట్లో సోను ప్రతిభ పాఠాలతో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి. విద్యార్థులు గెలుపుకు ప్రాధాన్యం వహించింది 21 మంది విద్యార్థులు పాల్గొంటే 12 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ఏడు మంది. విద్యార్థులకి వెండి పథకాల ఇద్దరికీ కాస్య పథకాలు రావడం జరిగింది ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో కరాటే .మాస్టర్ సోనియాను పాఠశాల హెచ్ ఎం విజయ మరియు ఉపాధ్యాయులు కలసి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి వార్డు మెంబర్ రామచంద్రయ్య స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు

## నాగార్జునసాగర్ ఎడమ కాలువ గండికి మరమ్మతులు పూర్తి చేసి నీటి విడుదలకు సిద్ధం చేస్తున్న అధికారులు

మిర్యాలగూడ వార్త మిర్రర్ 20 : నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు ఈ నెల 7న గండి పడటంతో నీటి ప్రవాహాన్ని నిలిపి వేసిన అధికారులు మరమ్మతులు చేపట్టి పూర్తి చేశారు. 45 మీటర్ల కాలువ కోతకు గురి కాగా గండి పడిన ప్రాంతాన్ని ఇసుక ఎర్రమట్టితో కోతకు గురైన ప్రాంతాన్ని బాగు చేసారు. కాల్వ కింద భాగంలో సిమెంట్ లైనింగ్ పని పూర్తి చేయడంలో ఆలస్యం అయినది నీటిపారుదల అధికారులు చెప్పారు. 2 రోజులలో పెద్ద దేవులపల్లి రిజర్వాయర్కు నాలుగు వేల క్యూసెక్కుల నీటిని వదిలి కాలువల ద్వారా వ్యవసాయ పంటలకు నీరు అందేలా చూస్తామని అధికారులు అంటున్నారు. కాల్వకట్ట సామర్థ్యాన్ని పరిశీలించి నీటిని విడుదల చేస్తామని అధికారులు తమ పొలాలకు నీళ్లు ఎప్పుడు వస్తాయి అని ఎదురుచూస్తున్న రైతులు ఇప్పటికైనా కాల్వ మరమ్మతులు పూర్తి చేసిన అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.





## కల్లు గీత కార్మిక సంఘం మహా సభల కరపత్రాలు విడుదల

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం వనిపాకల లో కల్లు గీత కార్మిక సంఘం మహా సభల కరపత్రాలు విడుదల చేస్తున్న ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పామనుగుల్ల అచ్చాలు మాట్లాడుతూ కల్లు గీత వృత్తి చేసే వారందరికీ వయస్సుతో నిమిత్తం లేకుండా పెన్షన్ ఐదు వేలు ఇవ్వాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పామనుగుల్ల అచ్చాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం వనిపాకల గ్రామంలో సంఘం సమావేశం జరిపి మహా సభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా అచ్చాలు మాట్లాడుతూ ఈ నెల 26 వ తేదీ న చండూరు లో జరుగుతున్న కల్లు గీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ద్వితీయ మహాసభలు జయప్రధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి లు మామిడి హన్మంతు,గునగంటి క్రిష్ణయ్య,మండల నాయకులు బూరుగు శీను,స్వామి,శ్రీధర్,భూపతి వెంకన్న,గుడుగుంట్ల నాగయ్య,మాద సత్యనారాయణ,గునగంటి యాదయ్య,మల్లేషం,కట్టగూరి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రస్తుత ఉద్యోగ నియామకాల్లోనే 10 శాతం గిరిజన రిజర్వేషన్ అమలుచేయాలి

### రవినాయక్, జిల్లా అధ్యక్షులు



మిర్యాలగూడ వార్త మిర్రర్ 20 : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చెయ్యబోతున్న 10 శాతం గిరిజన రిజర్వేషన్ జీవో ను అన్ని రకాల ఉద్యోగాల నోటిఫికేషన్లలో అమలుకు చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రవినాయక్ డిమాండ్ చేశారు . వారు మాట్లాడుతూ గిరిజనులకు రిజర్వేషన్ 10 శాతం పెంచుతూ జీవో జారీ చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రకటించినందుకు ధన్యావాదాలు తెలియజేశారు. 10 శాతం రిజర్వేషన్ జీవో ఆలస్యం చేయకుండా వారం రోజుల్లోపు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వ శాఖలు విడుదల చేసిన నోటిఫికేషన్ నియామకాల్లో అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయస్థానాల్లో సైతం నిలబడేవిధంగా పకడ్బందీగా జీవో ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో చట్టబద్ధత కొరకు కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్లో చేర్చేందుకు పార్లమెంట్లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా గిరిజన సంఘాలు విద్యార్థులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పోరాటం చేయడం వల్లనే గిరిజన రిజర్వేషన్ జీవో విడుదల చేస్తానని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారని అన్నారు. రిజర్వేషన్ సాధన ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిరిజన సంఘాల జేఏసీ తరఫున ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే పోరాట స్ఫూర్తితో జీవో అమలు చేయించుకోవడం కోసం అప్రమత్తంగా ఉండాలని గిరిజనులను కోరారు. జీవో అమలు అయ్యేంతవరకు గిరిజన సంఘాలు రాజకీయాలకతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ గిరిజన సంఘం సీనియర్ నాయకులు పాపానాయక్,దేశిరామ్,వినోద్ నాయక్, ఎర్రనాయక్, బాబు నాయక్, జగన్ నాయక్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థికి అండగా నిలిచిన మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ సభ్యులు

వార్త మిర్రర్ 20 సెప్టెంబర్ మల్కాజ్గిరి సర్కిల్ : మల్కాజ్గిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలోని అద్దె ఇంట్లో గుండె వ్యాధితో చికిత్స పొందుతూ ఇద్దరమ్మాయిలతో నివాసముంటున్న ప్రైవేట్ ఉద్యోగి కరుణాకర్ కి ఇద్దరు కూతుర్లు. చిన్న కూతురు భూమిక లయోలా కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరంలో చదువుతోంది. అప్పో సొప్పో చేసి సగం ఫీజు చెల్లించాడు, మిగతా ఫీజు చెల్లించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో గౌతమ్ నగర్ కి చెందిన డాక్టర్ సుధాకర్ ద్వారా మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజుని సంప్రదించడం జరిగింది. విద్యార్థిని విషయాన్ని కుమ్మరి రాజు గ్రూప్ సభ్యులకు తెలియజేయడంతో గ్రూపులో ఉన్న సభ్యులు మానవత దృక్పథంతో సహాయం అందించడానికి ముందుకు వచ్చారు. మంగళవారం గ్రూప్ సభ్యులు విద్యార్థిని భూమిక తండ్రి కరుణాకరన్ కి 8000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. తన కూతురికి సహాయం అందించిన మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులకు విద్యార్థిని తండ్రి కరుణాకరన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, మొహమ్మద్ రషీద్, మెరా సుధాకర్ ముదిరాజ్, ఉదారి సత్యనారాయణ యాదవ్, జగపతి, ఆదిత్య, ఎన్. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగలు లేక, నిరుద్యోగభృతి రాక విద్యార్థులు నిరుద్యోగులగా మారిపోయారు

### ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య

యాదాద్రి వార్త మిర్రర్ : యాదగిరిగుట్ట మండలం మహబూబ్ పెట గ్రామంలో ప్రారంభం అయిన పాదయాత్ర కొనసాగుతుంది. సైదాపుర్,మాసాయిపేట గ్రామాల్లో గ్రామ గ్రామాన పాదయాత్ర కొనసాగింది .సైదాపూర్ గ్రామంలో జన నీరాజనాల మధ్య బీర్ల అయిలయ్య పాదయాత్ర ఘనంగా ముందుకు సాగుతూ బయలుదేరుతుంది. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ. దళిత సీఎం, నిరుద్యోగ భృతి, ఏకకాలంలో రైతురుణ మాఫీ వంటి అనేక హామీ లను విస్మరించిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని బీర్ల అయిలయ్య హెచ్చరించారు. పేద, బలహీనవర్గాల సంక్షేమం కాంగ్రెస్ వల్లనే సాధ్యమవుతుందన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. జీఎస్టీ పేరుతో ప్రజలపై భారం మోపారన్నారు. మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎనిమిదేళ్లలో ప్రజల జీవితాలను ఆగం చేశాయని ఆరోపించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీ కోరుకుంటున్నారని... ప్రజల్లో టీఆరెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు.



## పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల పట్టణానికి చెందిన కొత్తకొండ సత్యనారాయణ కొంతకాలంగా అనారోగ్య బాధపడుతూ మరణించడం జరిగింది వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు గుత్తా సుఖేందర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు



## నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ కలిసిన బి జె పి నాయకులు

చిట్యాల వార్త మిర్రర్: భారతీయ జనతా పార్టీ నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గా ఇటీవలే నియామకమైన మైల నరసింహ మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్ చిట్యాల మున్సిపాలిటీ బిజెపి పూర్వ ప్రధాన కార్యదర్శి జయారపు రామకృష్ణ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది



## చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కి వినతి పత్రం

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గల శివునేని గూడెం గ్రామంలోమహనీయుల విగ్రహాల చుట్టూ పూలమొక్కలతో అందమైన పార్క్,లైటింగ్ ఏర్పాటుచేయాలని చిట్యాల మున్సిపల్ ఛైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్ రెడ్డి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వినతి పత్రం అందుకున్న వెంటనే త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో రుద్రవరం లింగస్వామి, కన్నెబోయిన మహాలింగం, బెల్లిసత్తయ్య, రుద్రవరం యాదయ్య ,గంట కృష్ణారెడ్డి రుద్రవరం చంద్రయ్ ఎండి ముబీన్, రుద్రవరం సహదేవులు తదితరులు పాల్గొన్నారు



## దేవరకొండలో మోటార్ వెహికల్స్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

### మంత్రి అజయ్‌కుమార్‌ని కోరిన ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబర్ 20 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో మోటార్ వెహికల్ కార్యాలయం ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్ ని దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రమావత్ రవీంద్ర కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....త్వరలో మంజూరు చేస్తానని మంత్రి అజయ్ కుమార్ హామీ ఇచ్చారు అని ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తెలిపారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ లారీలు వెళ్ళుటకు ముఖ్యమంత్రి తో చర్చించి సింగిల్ పర్మిట్ విధానం గురించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ వెంట తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు హనుమంతు వెంకటేష్ గౌడ్,దేవరకొండ టిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పున్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఏరులై పారుతున్న కల్తీ మద్యం

వైన్స్ షాపుల్లో జోరుగా అక్రమ మద్యం అమ్మకములు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైన్స్ యజమానులు. జిల్లా టాస్క్ ఫోర్స్ దాడుల్లో జాన్ పహాడ్ వైన్స్ లో 13 కటన్ల బాటిళ్ళ కల్తీ మద్యం పట్టుకున్నట్లు సమాచారం. లికేసును పక్కదోవ పట్టించే ప్రయత్నాల్లో షాపు యజమానులు. ఇంత జరుగుతున్న తమకేమీ తెలవదంటున్న స్థానిక ఆబ్కారీ శాఖ అధికారులు.



## బిజేపి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి ను కలిసినా కర్నాటి సురేష్

దేవరకొండ సెప్టెంబర్ 20 వార్త మిర్రర్ : భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి సురేశ్. నూతనంగా ఎన్నికైన దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ గా కర్నాటి సురేష్ ను శ్రీధర్ రెడ్డి అభినందనలు తెలిపి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శులు రాములు,రాజశేఖర్ రెడ్డి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులు మరియు రాజకీయ నాయకులు జన సమీకరణ చేతగాక విద్యార్థులను పిలుచుకొని ఇబ్బంది పెట్టడం సరికాదు

### రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎం ప్రతాప్



వార్త మిర్రర్ సెప్టెంబర్ 20 కుత్బుల్లాపూర్ నియోజకవర్గం : తెలంగాణ విమోచన దినోత్సవం ఉత్సవాలు మరియు తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలలో భాగంగా, కొన్ని పార్టీలు వేడుకలు, ఉత్సవాలు నిర్వహించడానికి వేదికను ఏర్పాటు చేసుకొని, జన సమీకరణ కోసం, పాఠశాల యాజమాన్యాల పై ఒత్తిడి చేసి, చదువుకునే పిల్లలను తప్పనిసరిగా కార్యక్రమాలలో పాల్గొనాలని విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారు, కొన్ని జిల్లాలలో దురదృష్టవశాత్తు విద్యార్థులు ప్రమాదాలకు గురై ఆసుపత్రిపాలైనారు. మరి ఓటు హక్కు కూడా లేని విద్యార్థులను సబా ప్రాంగణం వద్దకు పిలుచుకొని, జన సమీకరణలో భాగంగా విద్యార్థులను ఎండలో నిలబెట్టి, కనీసం నీటి సౌకర్యం కూడా అందించకుండా, రాజకీయ ప్రజా ప్రతినిధులు నృత్యాలు చేస్తూ విద్యార్థులను పట్టించుకోని పరిస్థితి నెలకొన్నది. ప్రజా ప్రతినిధులు మరియు రాజకీయ నాయకులు జన సమీకరణ చేతగాక విద్యార్థులను పిలుచుకొని ఇబ్బంది పెట్టడం ఏంటిన్నారు. ఈ యొక్క పరిస్థితిని కుత్బుల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు స్కూల్ డెవలప్మెంట్ కమిటీ వద్ద వాపోయారు. స్కూల్ డెవలప్మెంట్ కమిటీ వారు, రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం. ప్రతాప్ దృష్టికి ఈ యొక్క పరిస్థితిని వివరించగా, ప్రైవేట్ పాఠశాలలు గాని, ప్రభుత్వ పాఠశాలలు గాని, వాటి యొక్క యాజమాన్యాలు విద్యార్థులను ఇటువంటి జన సమీకరణ సభలకు, ఎట్టి పరిస్థితులలో పంపించకూడదని ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూళ్ల అసోసియేషన్ కమిటీలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి, టీఆర్ఎస్ ను ఓడించడానికే మునుగోడులో బహుజన రాజ్యాధికార యాత్రను ప్రారంభిస్తున్నాం

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




చౌటుప్పల్, వార్త మిర్రర్: దేశంలో మత విద్వేషాలు సృష్టిస్తున్న బిజెపి ని అవినీతి టిఆర్ఎస్ ను అంతం చేయడం కోసం మునుగోడు నియోజకవర్గంలో బహుజన రాజ్య అధికార యాత్రను ప్రారంభిస్తున్నామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం గ్రామ శివారులో ఉన్న ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఎస్పీ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు డప్పుల వాయిద్యాలతో బతుకమ్మ కోలాట పాటలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.75 సంవత్సరాలుగా ఈ ఆధిపత్య వర్గాల చేతుల్లో మునుగోడు నలిగిపోయి ఉన్నదని ఏ దొరలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారో. అదే దొరలు టిఆర్ఎస్ లో, కాంగ్రెస్ లో, బిజెపిలో, ఉన్నారని వాళ్లే మళ్లీ ఈ మునుగోడు గడ్డను ఏలడానికి కుట్ర పన్నుతున్నారని అన్నారు. మునుగోడు లో ఉండే సబ్బండ వర్గాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు అగ్రవర్ణంలో ఉండే పేదలు వాళ్లందరి జీవితాలను రక్షించడం కోసం మునుగోడు గడ్డను కాపాడుకోవడం కోసం మునుగోడు గడ్డను ఆ బందీ ఖానా నుంచి విముక్తి చెందడం కోసం రాజ్యధికార యాత్రను మునుగోడు నుంచి మంగళవారం ప్రారంభిస్తున్నాం అన్నారు. రాబోవు రోజుల్లో మునుగోడులో గెలవడమే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా నీలి జెండా ఎగరవేస్తాం అని అన్నారు. తెలంగాణని ఈ దొరల పాలన నుండి బంధికానా నుండి విముక్తి చేసి ప్రజలందరికీ కూడా ఒక చక్కటి పాలన అందిస్తాం అని తెలియజేశారు. తెలంగాణలో ఉండే ఆదిపత్య దోపిడి పార్టీల్లో బందీలైన బహుజన బిడ్డలందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నానని ఆందోల్ మైసమ్మ తల్లిని అదే కోరుకున్నని అన్నారు. తెలంగాణలో మా బహుజన బిడ్డలందరికి జ్ఞానోదయం కలిగించి వాళ్లందర్నీ కూడా బహుజన సమాజం వైపు నడిపించాలని అమ్మవారిని వేడుకున్నానన్నారు. బహుజన సమాజాన్ని నిర్మించు. రాబోవు కాలంలో మన బహుజన బిడ్డలను బ్రతుకులను బాగు చేయని. ఆందోల్ మైసమ్మ తల్లిని కోరుకున్ననని అన్నారు. ఆదిపత్య పార్టీలో ఉన్న మా బహుజన నాయకులు బహుజన సమాజ్ పార్టీలో చేరాలన్నారు. మునుగోడుపై ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిని త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.పి రాష్ట్ర కోఆర్డినేటర్ మంద ప్రభాకర్, చంద్రశేఖర్ ఆజాద్, బి ఎస్ పి పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉప్పల జహంగీర్, ఉపాధ్యక్షులు కనుకుంట్ల పాండు, నల్గొండ జిల్లా అధ్యక్షులు బొడ్డు కిరణ్, ఉపాధ్యక్షులు ప్రసాద్, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు పల్లె లింగస్వామి, మహిళా కన్వీనర్లు మేడి ప్రియదర్శిని, నర్ర నిర్మల, కవిత, గాదే సంతోష, మామిడి కల్పన, కత్తుల పరమేష్, బలికే నరసింహ, గడ్డమీది బాబు, కత్తుల పద్మ, గాదె సంతోష పాల్గొన్నారు

# ఆర్టీసీ వారు ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించండి

### మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ మోటే ధర్మారావు ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత పూర్ణచందర్ రావు



మొగుళ్ళపల్లి : వార్త మిర్రర్ : ఆర్టీసీ సంస్థ వారు ప్రజలకు మెరుగైన బస్సు సౌకర్య వసతులను కల్పించాలని మొగులపల్లి గ్రామ సర్పంచ్ మోటే ధర్మారావు.. ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత పూర్ణచందర్ రావులు పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ కృష్ణమూర్తికి సూచించారు. మంగళవారం మొగుళ్ళపల్లి గ్రామపంచాయతీలో ఆర్టీసీ సంస్థ వారు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ సమయానుకూలంగా బస్సులను నడిపించాలని కోరారు. అదేవిధంగా మొగుళ్ళపల్లిలో ఉదయం పూట బస్సు సౌకర్యం కల్పించి..మొగుళ్ళపల్లి, వేములపల్లి, మర్రిపల్లిగూడెం, అంబాల మీదుగా హనుమకొండకు నైట్ హాల్ట్ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని వారు కోరగా స్పందించిన పరకాల ఆర్టీసీ డిపో మేనేజర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ మీరు కోరినట్లుగా బస్సు సౌకర్యం కల్పించే చర్యలను తీసుకుంటానని ఆయన హామీనిచ్చారు. అలాగే విద్యార్థులకు, రైతులకు బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. జమ్మికుంట లాంటి పట్టణాలకు రైతులు మార్కెట్ కు వెళ్లేందుకు అందుబాటులో ఉండే విధంగా ఒకటి నార్లాపూర్ మీదుగా..రెండు మొగుళ్ళపల్లి మీదుగా బస్సు సౌకర్యాలు కల్పించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఇదిలా ఉండగా సమయానుకూలంగా బస్సులను నడపకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు ప్రైవేటు బస్సులను ఆశ్రయించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందని పలువురు పేర్కొనడం గమనార్హం కాగా ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ క్రిష్ణ కుమారి, పంచాయతీ సెక్రెటరీ నరేష్, ఉపసర్పంచ్ పడిదల సరోజన బాపూరావు, వార్డు సభ్యుడు క్యాతరాజు రమేష్, గ్రామస్తులు ముదుపు రవి, దేవునూరి కుమారస్వామి, పోతంగల్ జనార్ధన్, గుడిమల్ల రమేష్, మహమ్మద్ సర్వర్ పాషా, మోటే శ్రీధర్, క్యాతరాజు రాజయ్య, ఉడుత మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్యుఐ,బిసి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీ.ఏ.వో నల్గొండ కి వినతిపత్రం అందజేత

దేవరకొండ సెప్టెంబర్ 20 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజకవర్గం లో పాఠశాలలకు హాజరు కానటువంటి ఉపాధ్యాయులపై అదేవిధంగా జిల్లావ్యాప్తంగా కస్తూరిబా పాఠశాలల ఎస్.ఓ.ల రాత్రిపూట నిధులు, ఇటీవల విడుదలైన ఉద్యోగాలలో మెరిట్ ప్రకారముగా తీసుకోవాలని మంగళవారం నాడు డిఏఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం పాఠశాలలో హాజరు కాకుండా వారి యొక్క సొంత లాభాల కోసం రియల్ ఎస్టేట్, చిట్టిల వ్యాపారాలు నడుపుతూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్న ఉపాధ్యాయులపై విచారణ జరిపి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. నిరుపేద విద్యార్థుల ప్రభుత్వ పాఠాశాలలో చదువుకునే విద్యార్థుల భవిషత్తు అది లోనే తుంచి వేస్తున్నారు..ఈ విషయం పై, ఈ అంశాల పైన అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని భారీ ఎత్తున ఉద్యమిస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు నేనావత్ కుమార్ నాయక్, బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చింతపల్లి సతీష్ గౌడ్లు ఉన్నారు..



# ఓటు అడిగే హక్కు టిఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రమే ఉంది

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



చిట్యాల వార్త మిర్రర్: చిట్యాల మండలం వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లో ఆసరా పెన్షన్ల లబ్దిదారులకు కార్డుల పంపిణీ పేద ప్రజల సంక్షేమం కోసం అండగా నిలిచే ఆపద్బాంధవుడు కేసీఆర్ గొప్పోడా.రైతు వ్యతిరేక చట్టాలతో పేదల నడ్డి విరిచే మోడీ గొప్పోడా అని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రశ్నించాడు, చిట్యాల మండలంలోని వెలిమినేడు, పిట్టంపల్లి గ్రామాల్లో ఆసరా పెన్షన్ల లబ్దిదారులకు ఆయన కార్డులను పంపిణీ చేశారు, ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ సొంత రాష్ట్రంలో కూడా లేనిఅనేక సంక్షేమ పథకాలు తెలంగాణలో ఉన్నాయని అన్నారు, పనిచేసే వారికే ఓటు అడిగే నైతిక హక్కు ఉందని అది కేవలం టిఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రమే ఉందన్నారు, రాష్ట్రంలోని అన్ని ఇళ్ళల్లో కుటుంబ పెద్దగా కేసీఆర్ అండగా నిలిచారని తెలిపారు, గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నయన్నారు, రాజకీయాలకు తావులేకుండా గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని, దేశాన్ని పాలించే ప్రధాని సొంత రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు ఇవ్వడంలేదని స్పషం చేశారు, అర్హులైన వారందరికీ మళ్లీ పెన్షన్లు మంజూరు చేస్తామని, కేసీఆర్ పాలనలోనే తెలంగాణ ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అందుకే పేదల గుండెల్లో సిఎం కేసీఆర్ నిలిచారని అన్నారు, అనంతరం గ్రామానికి చెందిన పది మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

# పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి

**పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి :: ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



దేవరకొండ సెప్టెంబర్ 20 వార్త మిర్రర్ : పట్టణంలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తానని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని 11,12వార్డులలో రూ.50లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రోడ్డు పనులను నాణ్యతతో త్వరగతిన పూర్తి చేయాలని కోరారు.దేవరకొండ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా మారుస్తా అని ఆయన తెలిపారు.పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన అన్నారు.పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, రైతు బంధు అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య,టిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,వాడిత్య దేవేందర్,ఉప్పల శ్రీను,మహమ్మద్ తౌఫిక్ ఖాద్రి,ఇలియస్,బోడ్డుపల్లి కృష్ణ,మూడవత్ జయప్రకాష్ నారాయణ,ఏఈ రాజు,వాడిత్య బాలు,తదితరులు పాల్గొన్నారు.

## దళిత బందు లాగానే సబ్బండ వర్గాలకు రాష్టంలో అందించే ప్రయత్నం కెసిఆర్ చేస్తున్నారు

**గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి**

**అభివృద్ధి లో దేశం లోనే మొదటి స్థానం లో తెలంగాణను కెసిఆర్ నిలిపారు**




చౌటుప్పల్, వార్త మిర్రర్: ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు పార్టీ సభ్యులంతా కలుసుకోవాలనే ఉద్దేశం తో ఈ ఆత్మీయ సమ్మేళనం వన భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కులాలకు ,మతాలకు అతీతంగా తెరాసా పార్టీ లో ఒక కుటుంబంల మనమందరం కలవాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని తాళ్ల సింగారం చౌరస్తా వద్ద 15వేల మందితో చౌటుప్పల్ మండల మరియు మున్సిపల్ టిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం తో పాటు వన భోజనాలను ఏర్పాటు చేశారు. అనంతరం మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో ఎన్నో కొత్త పార్టీ లు వచ్చాయి , పోయాయి,కానీ తెరాసా పార్టీ మాత్రం ప్రజల గుండెల్లో నిలిచిపోయిందన్నారు. ఉమ్మడి రాష్టంలో తెలంగాణ పై చాలా వివక్ష చూపారని,నిధులు సరిగ ఇచ్చేవారు కాదని కెసిఆర్ ఒక్కడే 2001 లో తెరాసా పార్టీ నీ స్థాపించి ఇప్పుడు ప్రజల గుండెల్లో పార్టీని నిలిపారన్నారు.ఎవరు ఊహించని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి లో దేశం లోనే మొదటి స్థానం లో తెలంగాణను కెసిఆర్ నిలిపారన్నారు. ఆసరా పింఛన్ల ను అందిస్తూ పేదోడి ఇంట్లో పెద్ద కొడుకుగా కెసిఆర్ నిలిచారన్నారు. మునుగోడు నియోజకవర్గం ఫ్లోరోసిస్ తో ప్రజలు మగ్గేవారని 60 యేండ్ల లో ఏ పార్టీ చేయలేని పనిని 6 యేండ్ల లో చేసి ఫ్లోరోసిస్ లేకుండా చేసిన ఘనత కేసిఆర్ దేనన్నారు. రైతు అప్పు లేకుండా వ్యవసాయం చేయాలని ఆలోచన తో రైతుబందు నెలకొల్పి రైతుల ఇండ్లలో ఆనందాన్ని నింపిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు.కెసిఆర్ సొంత ఆలోచన తో కాళేశ్వరం ప్రాజెక్ట్ ను మూడు యేండ్ల లో పూర్తి చేసి రికార్డ్ సృష్టించారన్నారు. దళితులు కూడా అందరి తో సమానం గా వుండాలనే కోరిక తో దళిత బందు అందించారని.కొత్తగా గిరిజనుల కోసం గిరిజన బందు పథకం కూడా రూపుదిద్దుకుంటుందన్నారు.దరిద్ర రేఖ కు దిగువన వున్న అన్ని వర్గాల కు కూడా దళిత బందు లాగానే రాష్టంలో అందిచే ప్రయత్నం కెసిఆర్ చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, గాదరి కిషోర్, శానంపూడి సైదిరెడ్డి, దూదిమెట్ల భాస్కరరావు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్,చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కప్పల శీను, సింగల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు బాబా షరీఫ్, కొరగొని లింగస్వామి, సుల్తాన్ రాజ్, అంతటి విజయలక్ష్మి బాలరాజ్ గౌడ్, తాడూరి శిరీష పరమేష్, బత్తుల రాజ్యలక్ష్మి స్వామి గౌడ్, బొడిగే అరుణ బాలకృష్ణ గౌడ్, యువజన నాయకుడు తూర్పునూరి నరసింహ గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు, గ్రామ శాఖల అధ్యక్షులు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## 160 ఎకరాల భూదాన్ భూముల కబ్జాపై మైహోమ్స్, కీర్తి సిమెంట్ యాజమాన్యం సహా 6 మంది ప్రభుత్వ అధికారులపై క్రిమినల్ కేసు నమోదుకు కోర్టు ఉత్తర్వులు



సూర్యాపేట సెప్టెంబర్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి : మేళ్లచెరువు మండల కేంద్ర, రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 1057లో గల 160 ఎకరాల భూదాన్ భూముల విక్రయం, అక్రమ నిర్మాణాలపై మైహెూమ్ సిమెంట్స్, కీర్తి సిమెంట్స్ యాజమాన్యాలు సహా 6మంది ప్రభుత్వ అధికారులపై క్రిమినల్ కేసు నమోదుకు హుజూర్నగర్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.స్థానిక న్యాయవాది కమతం నాగార్జున దాఖలు చేసిన కేసులో హుజూర్నగర్ కోర్టు మంగళవారం ఉత్తర్వులు వెలువరించింది.11 మంది నిందితులపై ఫోర్జరీ,చీటింగ్, ప్రభుత్వ ఆస్తి ధ్వంసం,కోర్టు కేసులో ఉన్న భూదాన్ భూములు అమ్మకం, అక్రమ నిర్మాణాలు, ల్యాండ్ కబ్జా కేసు నమోదు చేయాలని హుజూర్నగర్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు ఆదేశాలు జారీ చేసింది. నిందితులుగా మైహెూమ్ సిమెంట్స్ భూముల వ్యవహార ప్రతినిధి మైహెూమ్స్ అధినేత జూపల్లిరామేశ్వరరావు బామ్మర్ది మునగాల రామ్మోహన్ రావు, మైహెూం మేళ్లచెరువు ప్లాంట్ హెడ్%ఽ% ప్రెసిడెంట్ ఎన్.శ్రీనివాసరావు, జిఎం కె.నాగేశ్వరావు, కీర్తి సిమెంట్ ఎండి జాస్తి త్రివేణి, మేనేజింగ్ పార్ట్నర్ %ఽ% ఎండి భర్త జాస్తి శేషగిరిరావు, వైస్ ప్రెసిడెంట్ జె.శ్రీనివాస్, మేళ్లచెరువు తాసిల్దార్ కొల్లుదామోదర్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్,మేళ్లచెరువు పంచాయతీ కార్యదర్శి ఈర్ల నారాయణరెడ్డి, ఇరిగేషన్ ఈఈ, విద్యుత్ శాఖ ఏఈలను చేర్చారు. గత కొన్నాళ్లుగా ఈ భూములపై వివాదం నడుస్తుండగా స్థానికుల ఫిర్యాదు మేరకు కోర్టు నిందితులపై క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశాలు జారీ చేసింది.ఈ సందర్భంగా ఫిర్యాదుదారుని తరపున వాదనలు వినిపించిన న్యాయవాది కమతం నాగార్జున మాట్లాడుతూ హైకోర్టు,లోకాయుక్తా కోర్టులో కేసు పెండింగ్ ఉన్న..160 ఎకరాల భూదాన్ భూములపై నిందితులు ఫోర్జరీ పత్రాలు సృష్టించి అమ్మకాలు జరిపారని, ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టినట్టు, మట్టి మాఫియా, బోర్ల తవ్వకాలు, పర్యావరణ అనుమతులు లేకుండా చెట్లను నరకడం, అధికార యంత్రాంగాన్ని తప్పుదోవ ఎన్ఓసి పత్రాలతో సృష్టించినట్లు అభియోగాలు వ్యక్తం చేశారు. అభియోగాలపై పలుమార్లు వాదనలు విన్న జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ హుజుర్నగర్ కోర్టు నిందితులపై క్రిమినల్ కేసుల నమోదుకు ఆదేశాలు జారీ చేసినట్లు మీడియాకు తెలిపారు. నిందితులకు సహకరించినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్న 6మంది ప్రభుత్వ అధికారులపై కూడా కేసు నమోదుకు గౌరవకోర్టు ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. 62 పేజీల నేర ఆధారిత పత్రాలతో పాటు నేరమునకు సంబంధించిన ఫోటో కాపీలను కేసులో దాఖలు చేసినట్లు పిటిషనర్ పేర్కొన్నారు.నేరాదారిత పత్రాలు,ఫోటోలు ఆధారంగా నిందితులపై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. గతంలో పలుమార్లు ప్రభుత్వ భూమిని కాపాడాల్సిందిగా అధికార యంత్రాంగానికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోకపోగా పరిశ్రమ యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్నట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లడం తెలిపారు. ఆచార్య వినోబాభావే స్ఫూర్తితో పేదలకు దానంగా ఇచ్చిన భూదాన్ భూములను అక్రమార్కుల కబ్జా నుండి విడిపించి ప్రభుత్వ, పేదల అవసరాల కోసం వినియోగించాలని పిటిషన్ లో పేర్కొన్నారు.ఈ మేరకు భూదాన్ భూములను దౌర్జనంగా ఆక్రమించి,అనుభవిస్తున్న సిమెంట్ పరిశ్రమ యాజమాన్యాలపై వారికి సహకరిస్తున్న అధికార యంత్రాంగంపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోర్టును విజ్ఞప్తి చేసినట్టు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్తికి సంబంధించిన, ప్రజా ప్రయోజనం ఉన్నందువల్ల కోర్టు సుమోటోగా కేసు స్వీకరించి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని గౌరవ జడ్జి ముందు వాదనలు వినిపించినట్లు న్యాయవాది వెల్లడించారు. నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, కేసులో చార్జ్ షీట్ దాఖలు చేయాల్సిందిగా మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓ ను ఆదేశిస్తూ ఉత్తర్వులు వెల్లడించారు.



## టిఆర్ఎస్ నుండి బీసీలకు టికెట్ ఇవ్వకుంటే.. బరిలో జాజుల

**బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్**

సంస్థాన్ నారాయణపురం,వార్త మిర్రర్ : టిఆర్ఎస్ నుండి బీసీలకు టికెట్ ఇవ్వకుంటే బరిలో జాజుల శ్రీనివాస్ గౌడ్ ని దింపుతామని బిసి యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కార్తీక్ గౌడ్ డిమాండ్ చేశారు.సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.బిజెపి,కాంగ్రెస్ పార్టీలు బీసీలకు ఇవ్వకుండా ఇప్పటికే ఓసి అభ్యర్థులను ప్రకటించాయని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ అయినా బీసీ అభ్యర్థికి టికెట్ ను కేటాయించాలని అన్నారు.టిఆర్ఎస్ పార్టీ బీసీలకు ఇవ్వకుంటే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ను నిలబెడతామని హెచ్చరించారు.మునుగోడు నియోజకవర్గంలో అత్యధిక శాతం బీసీ జనాభా ఉందన్నారు.అయినప్పటికీ మునుగోడు లో ఇప్పటివరకు బీసీ ఎమ్మెల్యే గెలవలేదన్నారు. ఇటీవల మునుగోడులో బీసీల బహిరంగ సభ విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ పార్టీ బీసీలకు టికెట్లు కేటాయిస్తే గెలిపించి కేసిఆర్ కు కానుకగా అందిస్తామన్నారు.ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు కొప్పు రామకృష్ణ,నాయకులు కొండా నవీన్ ,సంజయ్, చెరుకు లక్ష్మణ్,శివ చారి, శివమణి, యశ్వంత్ ,దినేష్, కిరణ్ ,సుదీర్ పాల్గొన్నారు.



## గొప్ప మనసుతో ఆపదలో ఉన్న వారికి అపన్నాహస్తంగా మండల కాంగ్రెస్ నాయకులు మునగాల రమణరెడ్డి

సంస్థాన్ నారాయణపురం. వార్త మిర్రర్ : మండల మహ్మదాబాద్ గ్రామానికి చెందిన మునగాల రమణారెడ్డి చిన్న వయస్సు నుండి సామాజిక దృక్పథం అలవర్చుకొని తోటివారికి సహాయం చేయాలనే గొప్ప ఆలోచనతో తనకున్నదాంట్లోనే కొంత సహాయం చేస్తూ అందరి మన్ననలను పొందుతున్నాడూ.. చౌటుప్పల్ లక్కారం గ్రామానికి చెందిన వీరమల్ల రాజశేఖర్ రోడ్డు ప్రమాదంలో ఆరోగ్యం క్షీణించినందున వారికి ఆర్థిక సహాయంగా మునగాల రమణారెడ్డి 5000 రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దంటికా నరసింహ యాదవ్,కిరణ్ యాదవ్,నల్లబోతు సురేష్ యాదవ్,భగత్ యాదవ్, మల్లేష్, కిరణ్, అరుట్ల రాజు తదితరులు పాల్గొన్నారు



## పరమర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేసిన బిషప్ దుర్గం ప్రభాకర్ సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు

వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా సెప్టెంబర్ 20 : సూర్యాపేట పట్టణ కేంద్రం లోని స్థానిక గాంధీ నగర్ తన నివాసంలో సూర్యాపేట నియోజకవర్గం పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు మీసాల గోవర్ధన్ తల్లి మీసాల విమలమ్మ బ్రేన్ టుమార్ తో బైక్ పై నుండి పడి ఇటీవల కాలంలో హైదరాబాద్ హాస్పిటల్ నందు మృతి చెందగా వారిని సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని తెలియపరచి ఓదార్చారు. అనంతరం వారికుటుంబం కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో చార్లెట్ హెూం వ్యవస్థపాక అధ్యక్షులు బ్రదర్ జాటోత్ దేవిడ్ రాజు సూర్యాపేట పట్టణ అధ్యక్షులు మీసాల ప్రభుదాస్, పాస్టర్ మచ్చ యేసుపాదం తదితరులు పాల్గొన్నారు

## గుండెపోటుతో సీనియర్ ఫోటోగ్రాఫర్, ఎల్ఐసి ఏజెంట్ మృతి



దేవరకొండ సెప్టెంబర్ 20 వార్త మిర్రర్: దేవరకొండ పట్టణంలో మంగళవారం గుండెపోటుతో సీనియర్ ఫోటోగ్రాఫర్, ఎల్ఎస్ఐసీ ఏజెంట్ ఉప్పునుంతల కృష్ణయ్య మృతిచెందారు. మంగళవారం నాడు ఉదయం 10 గంటల సమయంలో ఛాతీలో నొప్పి వస్తుందని తెలపగా కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కృష్ణయ్య స్వస్థలం చందంపేట మండలం పెద్దమూల గ్రామమని తెలిపారు. కృష్ణయ్య మృతి పట్ల దేవరకొండ ఫోటోగ్రాఫర్లు ఎల్ఎస్ఐసీ బ్రాంచ్ లియాఫీ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## గంధం గురవయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఐఎన్ టియుసి రాష్ట ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్

వార్త మిర్రర్ ప్రతినిధి సూర్యాపేట జిల్లా సెప్టెంబర్ 20 : హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ మాచవరం గ్రామానికి చెందిన ఐఎన్ టియుసి అనుబంధ ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ సభ్యుడు కి.శే. గంధం గురవయ్య యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా వారి కుటుంబాన్ని మంగళవారం ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు యరగాని భిక్షం నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి నాయకులు బెల్లంకొండ గురవయ్య, సలిగంటి జానయ్య చింతకాయల రాము పోతనమైన రామ్మూర్తి,బత్తిని వీరబాబు,పార్త బోయిన శ్రీనివాస్ తో కలిసి పరామర్శించారు అనంతరం వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేసి కుటుంబానికి ఐఎన్టీయూసీ అండగా ఉంటుందని వారు తెలిపారు



## ఆలయాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్

వార్త మిర్రర్ న్యూస్ సెప్టెంబర్ 20 : రంగారెడ్డి జిల్లా అమంగల్ మున్సిపాలిటీ పరిధిలో ముందంజలో ఉంటుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా చెన్నకేశవ స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు రూ.3లక్షలు, పూసల సంఘం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి రూ.3లక్షలు, నాయి బ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి రూ.3లక్షలు అందిస్తానని హామీలిచ్చారు. ఈ సందర్భంగా ఆయా కుల సంఘాల నాయకులు ఐక్య ఫౌండేషన్ చైర్మన్ రాఘవేంద్ర రెడ్డిని సన్మానించి, అభివృద్ధి పనులకు ఆర్థిక సహాయం అందించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఫౌండేషన్ చైర్మన్ రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ మంచి సేవా కార్యక్రమాలకు ఫౌండేషన్ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, పట్టణ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు



## మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడిగా పెంటమల్ల జంగయ్య ఎన్నిక

కొండమల్లేపల్లి సెప్టెంబర్ 20 వార్త మిర్రర్:: మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి జనప్రియ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు లక్కుమల్ల మధుబాబు ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా పెంటమల్ల జంగయ్య ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు నరేష్,ముఖ్య కార్యకర్తలు గోరటి మహేష్, గోరటి అనిల్, వేణు, శ్రీనివాస్, చిన్నగిరి తదితరులు పాల్గొన్నారు..

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038